క్లుప్తంగా

సీతారాములకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు



కల్యాణ మూర్తులకు తలంబ్రాలు పోస్తున్న అర్చకులు

భీమడోలు: గుండుగొలను సీతారామస్వామి ఆలయంలో గురువారం స్వామి వారికి ప్రీతి కరమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించు కొని విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ఫౌండర్ కొండ గంగా రాజ్‌కుమార్ ఆధ్వర్యం లో పూజారులు సాయిసుధీర్ ఆచార్యులు, యాజ్ఞిక స్వామి మోహనకృష్ణల పర్యవేక్షణలో కల్యాణ మూర్తులకు అభిషేకాలు, శాంతి కల్యాణం వైభవంగా నిర్వహించారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

దోమలతోనే డెంగీ వ్యాప్తి



అవగాహన ప్రదర్శన చేస్తున్న వైద్య సిబ్బంది

గణపవరం: దోమలతోనే డెంగీ వ్యాధి వ్యాప్తి చెందుతుందని వాటిని నిర్మూలించడమే దీనికి పరిష్కారమని పీహెచ్‌సీ వైద్యాధికారి ఓంకా ర్‌నాథ్ అన్నారు. గురువారం గణపవరం–3 సచివాలయం పరిధిలో డెంగీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత వాతావ రణ పరిస్థితులు, వర్షాల కారణంగా దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని, మురుగు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాల ని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవా లన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రజలకు దోమల నివారణ, డెంగీ లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో పీహెచ్‌సీ సీహెచ్‌వో జాలాది విల్సన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి విద్యుత్ సరఫరా నిలిపివేత

దెందులూరు: మండలంలో ఈనెల 25, 26 తేదీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంబేడ్కర్ తెలిపారు. దెందులూరు, సత్యనారాయణపు రం, అలుగులగూడెం, కొమురేపల్లి, గంగ న్నగూడెం, కొత్తగూడెం, పరిసర గ్రామాల్లో వ్యవసాయ మోటార్లకు గృహ విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని అసిస్టెంట్ ఇంజ నీర్ శ్రీనివాసరావు కోరారు.

నేడు విజయరాయిలో..

పెదవేగి: మండలంలోని విజయరాయి సెక్షన్ పరిధిలో రాయుడుపాలెం సబ్ స్టేషన్ మరమ్మ తుల నిమిత్తం ఈ నెల 25 శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కేఎం అం బేడ్కర్ తెలిపారు. రాయుడుపాలెం సబ్ స్టేషన్‌లోని పరిసర ప్రాంతాలకు విద్యుత్ అంత రాయం కలుగుతుందన్నారు.

కాలేజీ అఫ్లికేషన్ టీం తనిఖీ



కాలేజీని తనిఖీ చేసిన నన్నయ యూనివర్శిటీ బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్

దెందులూరు: సోమవరప్పాడు సెయింట్ జాన్స్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో గురువారం కాలేజీ అఫ్లికేషన్ టీం అధికారులు తనిఖీ నిర్వహించారు. నన్నయ యూనివర్సిటీ రాజ మండ్రి బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ కొండూరు సుబ్బారావుతో పాటు అధికారులు కళాశాల వసతులను తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య ఉత్తీర్ణత సౌకర్యాలు తాగునీరు, విద్యుత్, ప్రాం గణ భవనాలతో పాటు నిబంధన అనుసరించి కళాశాలలో ఉన్న ఏర్పాట్లను తనిఖీ చేసి రికా ర్డులను పరిశీలించారు. కళాశాల కరస్పాండెం ట్ డాక్టర్ పి.బాల, ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్, సిబ్బందిని కొన్ని విషయాలు అడిగి తెలుసుకు న్నారు. అనంతరం కళాశాల నిర్వహణ ఉత్తమ ఫలితాల సాధనపై సంతృప్తి వ్యక్తం చేశారు.

క్షేత్రదేవత ఆలయం ముస్తాబు



రాజగోపురానికి మామిడి తోరణాలు కడుతున్న సిబ్బంది

ద్వారకాతిరుమల: శ్రీవారి ఆల యానికి ఉపాల యమై, క్షేత్ర దేవతగా విరాజి ల్లుతోన్న శ్రీకుం కుళ్లమ్మ ఆలయం శ్రావణ శోభను సంతరించుకుం ది. శుక్రవారం నుంచి శ్రావణ మాసం ప్రారంభం కానుండటంతో గురు వారం సిబ్బంది ఆలయాన్ని ముస్తాబు చేశారు. అందులో భాగంగా రాజగోపురానికి, ద్వారా లకు మామిడి తోరణాలు కట్టారు. ప్రతి శుక్ర వారం అమ్మవారికి విశేష కుంకుమ పూజలు జరుగుతాయని ఆలయ అర్చకులు తెలిపారు.

పగలు ఈగలు.. రాత్రి దోమలు

- అల్లాడుతున్న పశువులు
- పాడి రంగంపై తీవ్ర ప్రభావం
- లబోదిబోమంటున్న పాడి రైతులు
- పారిశుద్ధ్య లోపమే కారణమంటూ విమర్శలు

పెదవేగి: దోమలు, నల్లులు రాత్రి మాత్రమే బాధి స్తాయట. ఇక ఈగలు, యాచకులు పగలు మాత్రమే బాధిస్తారట, ఇది అక్షరాల నిజమవు తోంది. గ్రామీణ ప్రాంతంలో రైతులకు వెన్నుద న్నుగా నిలిచే వాటిలో పాడి రంగం ప్రధానమైంది. సర్వ కాలాల్లో ఆర్థికంగా రైతు కుటుంబానికి ఈ రంగమే వెన్నుదన్నుగా నిలుస్తుంది. అటువంటి రంగం నేడు ఈగలు, దోమలు వలన కుదేలవు తోంది. పగటి వేళల్లో ఈగలు, రాత్రి సమయంలో దోమలు వెరసి పశువులకు పట్ట పగలే చుక్కలు చూపిస్తున్నాయి. వీటి దెబ్బకు గ్రామీణ ప్రాంతం లో పాడిరంగం కుదేలవుతుంది. ఇటీవల కురిసిన వర్షాలకు ఖాళీగా ఉన్న పంట భూముల్లో పచ్చిక మొలకెత్తడంతో పశువులకు గ్రాసం దొరికిందన్న సంతోషం రైతుల్లో నెలకొంది. తీరా చూస్తే పొలాల్లో ఈగలు విపరీతంగా పెరిగిపోవడంతో పశువులు గ్రాసం తినడం సంగతి దేవుడెరుగు పొలాల వెంబడి పరుగులు తీస్తూ రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. దీనికి తోడు వర్షాల కారణంగా గ్రామాల్లో మునుపెన్నడూ లేని రీతిలో దోమలు పెరిగిపోయాయి. వీటి తాకిడి పశువులతో పాటు ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. ఈ రెండిటి ప్రభావం పాల దిగుబడిపై పడుతుందని వాపోతున్నారు.



ఈగల ధాటికి మేత మేయకుండా పరుగులు తీస్తున్న పశువులు

ఈగల ధాటికి విలవిల

నియోజక వర్గ పరిధిలోని పలు గ్రామాల్లో పగటి పూట ఈగలు (చిట్టీగలు) పొలాల్లో గుంపులు గుం పులుగా తిరుగుతూ పశువులపై దాడి చేస్తున్నాయి. వాటి ధాటికి మేత కోసం వెళ్లిన పశువులు ఒక చోట నిలబడలేకపోవడమే కాకుండా మేత కూడా తినలేని పరిస్థితి నెలకొంది. అంతే కాకుండా మేతకు వదిలిన పశువులు ఈగల తీవ్రతకు చేల వెంబడి పరుగులు తీస్తూ సుదూరం వెళ్లిపోతు న్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.

దోమలు బాబోయ్ దోమలు

పగలు ఈగలతో బాధపడుతున్న పశువులు రాత్రి అయ్యిందంటే దోమలతో బెంబేలెత్తిపోతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా దోమలు విప రీతంగా పెరిగిపోయాయి. వీటి తీవ్రతకు పశువు లతో పాటు మనుషులు హడలిపోతున్నారు. దోమల బాధలు పడలేక కొందరు పాడి రైతులు తమ పశువులకు రక్షణగా దోమ తెరలను ఉపయో గిస్తున్నారు.

తగ్గిపోతున్న పాల దిగుబడి

ఈగ, దోమ కాటు వలన పాల దిగుబడి పూర్తిగా తగ్గిపోతుందని పాడి రైతులు వాపోతున్నారు. రెం డు లీటర్ల పాలు ఇచ్చే పశువు కనీసం లీటరు కూడా ఇవ్వలేని స్థితికి వచ్చేస్తుందంటే పరిస్థితి ఎంతలా ఉందో మనకు తెలుస్తుంది. వీటి కారణంగా తాము ఆర్థికంగా నష్టపోతున్నామని పాడి రైతులు వాపోతున్నారు.

చర్యలు శూన్యం

వర్షాకాలంలో దోమల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఇప్పటి వరకు ఎక్కడా వాటిపై దృష్టి సారించిన దాఖలాలు లేవు. గ్రామాల్లో ప్రజలు, పశువులు దోమల వ్యాప్తితో నానా బాధలు పడుతున్నారు. వీటి వలన పలు రకాల అంటు వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. అందుకే ముందస్తు చర్యల్లో భాగంగా అధికారులు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

“

నరక ప్రాయంగా ఉంది,,

పగలు ఈగలు, రాత్రి దోమలతో ఇటు మనుషులకే కాక పశువులకు తీవ్ర నరకప్రాయంగా మారింది. పాడి సంపద చాలా వరకు తగ్గిపోయింది. పగలు ఎంతో కష్టపడి ఇళ్లకు చేరుకునే మాకు రాత్రి దోమల ప్రభావంతో నిద్ర పట్టక పనికి వెళ్లలేకపోతున్నాం. పంచాయతీలు ఈగలు, దోమల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి.

–పి.రాటాలయ్య, గ్రామస్తుడు, బి.శింగవరం

రక్త హీనతతో ఆరోగ్య సమస్యలు



విద్యార్థులకు ఐరన్ మాత్రలు వేస్తున్న వైద్య సిబ్బంది

గణపవరం: రక్తహీనత కారణంగా విద్యార్థులు చదు వులో వెనుకబడటమే కాకుండా, ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని పిప్పర పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రియాంక అన్నారు. పీహెచ్‌సీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదవే విద్యార్థులకు గురువారం ఐరన్ మాత్రలు వేశారు. విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి, రక్తం తక్కు వగా ఉన్న వారికి ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నా మని తెలిపారు. దీనిలో భాగంగా ఐరన్ టాబ్లెట్లు వేస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగించండి

చింతలపూడి: సైబర్ నేరాలపై ఖాతాదారులకు అవ గాహన కలిగించాలని సీఐ కె.క్రాంతికుమార్ బ్యాం క్ మేనేజర్లకు సూచించారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, డీఎస్పీ రవిచంద్ర ఆదేశాలపై స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సైబర్ నేరాలు, భద్రత అంశాలపై ఎస్సై సతీష్ కుమార్‌తో కలిసి బ్యాంక్ మేనేజర్లు, సిబ్బందికి గురువారం అవ గాహనా కార్యక్రమం నిర్వహించారు.

బహుళ పంటల సాగుతో అధిక ఆదాయం

పెదవేగి: రైతులు బహుళ పంటల సాగు పద్ధతిని అవలంబించడం వలన ఆదాయం పెరుగుతుంద ని, తద్వారా రాష్ట్ర జీఎస్‌పీ కూడా పెరిగే అవకాశం ఉందని ఉద్యానశాఖ డైరెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు. గురువారం పెదవేగి మండలం, లక్ష్మీపు రం, కామవరపుకోట మండలం, తడికలపూడి, రత్నగిరి నగర్, కల్లచెరువు గ్రామాల్లో కొబ్బరి , ఆయిల్‌పామ్ పంటలో మల్టీపుల్ క్రాపింగ్ (బహుళ పంట సాగు) చేస్తున్న రైతుల తోటలను, కలెక్షన్ సెంటర్, సోలార్ కోల్డ్ రూమ్, సోలార్ డ్రయ్యర్ యూనిట్లను ఆయన సందర్శించారు. పెదవేగి మం డలం లక్ష్మీపురం గ్రామంలో కె.హరికృష్ణ కొబ్బరిలో బహుళ పంట సాగు, తడికలపూడి, కామవరపు కోట మండలంలో వై.రామారావు, ఆయిల్‌పామ్, కోకో, సేంద్రియ సాగు, రత్నగిరి నగర్, కామవరపు కోట మండలంలో జీఎస్‌వీఎస్ ప్రసాద్ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఆయిల్‌పామ్‌లో బహుళ పం ట సాగు, వర్షపు నీటిని ఆదా చేసి సద్వినియోగ పర చుకునే విధానాలు కల్లచెరువు గ్రామం, కామవరపు కోట మండలంలో రామిరెడ్డి వెంకట నాగేశ్వరరెడ్డి సోలార్ డ్రయ్యర్ కామవరపుకోట మండల రైతు ఉత్పత్తిదారుల సంఘం కొబ్బరి, కోకో కలెక్షన్ సెం టర్, వెల్లంకి శ్రీనివాసరావు సోలార్ కోల్డ్‌రూమ్, డ్రాగన్ ఫ్రూట్ సాగు, కొబ్బరిలో బహుళ పంటల సాగు క్షేత్రాలను ఆయన సందర్శించారు. కార్యక్ర మంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎస్.రామ్మోహ న్ తదితరులు పాల్గొన్నారు.



కొబ్బరిలో అంతర పంటలను పరిశీలిస్తున్న ఉద్యానశాఖ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు

వైఎస్సార్ సీపీ నేతల మృతికి అబ్బయ్యచౌదరి సంతాపం

పెదవేగి: మండలంలోని బాపిరాజుగూడెం గ్రా మానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు చొదిమెళ్ల యాకోబు మరణం అత్యంత బాధాక రమని దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు.రెండు రోజుల క్రితం విద్యుదాఘాతానికి గురై యాకోబు మరణిం చిన విషయం విధితమే. ఈ మేరకు అబ్బయ్య చౌదరి స్పందిస్తూ యాకోబు అకస్మాత్తుగా చనిపోవడం వైఎస్సార్ సీపీకి తీరని లోటని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేశారని, యాకోబుతో తన కుటుంబానికి ఎన్నో సంవ త్సరాలుగా మంచి అనుబంధం ఉందని అబ్బ య్యచౌదరి తెలిపారు. ఆయన మరణ వార్త నన్ను కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

దెందులూరులో..

దెందులూరు: మేదినరావుపాలెం వైఎస్సార్ సీపీ నాయకులు సింహాద్రి నాగేశ్వరరావు ఆక స్మిక మర ణం వ్యక్తి గతంగా కుటుంబానికి, వైఎస్సార్ సీపీకి తీరని లోటని దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. గురువారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేమన్నారు. కుటుం బానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.

రేపు వైఎస్సార్ సీపీ సమావేశం

లింగపాలెం: ఈ నెల 26న రంగాపురంలో లింగపాలెం మండల వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తామని లింగ పాలెం మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు అన్నపనేని శాంతారావు తెలిపారు. శనివారం ఉదయం 9 గంటలకు రంగాపురంలోని వైఎస్సార్ సీపీ నేత రెడ్డిన శ్రీనివాసరావు ఇం టి ఆవరణలో ఈ సమావేశం నిర్వహించను న్నట్లు శాంతారావు తెలిపారు. ముఖ్య అతిథిగా చింతలపూడి నియోజకవర్గ వైఎ స్సార్ సీపీ ఇన్‌చార్జి కంభం విజయరాజు పాల్గొంటారని ఆయన తెలిపారు.

అయ్యంకి సేవలు చిరస్మరణీయం

భీమడోలు: సమాజ హితమే లక్ష్యంగా పనిచేసిన గ్రంథాలయ పితామహుడు, పద్మశ్రీ అయ్యంకి వెం కట రమణయ్య సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. భీమడోలు, పూళ్ల, గుండుగొలను శాఖా గ్రంథాలయాల్లో గురువారం గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమ ణయ్య జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. అయ్యంకి జయంతితో పాటు అపరభగీరథుడు సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతి, కవి కోకిల గుర్రం జాషువ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. భీమడోలులో నిర్వహిం చిన కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సం స్థ జిల్లా డైరెక్టర్ తుమ్మల ఉమామహేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది పూడి సంపదరావు మాట్లా డుతూ సమాజానికి విజ్ఞానాన్ని అందించడమే లక్ష్యంగా అహర్నిశలు శ్రమించిన అయ్యంకిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆర్థర్ కాటన్ ఉభయ గోదావరి జిల్లాల వాసులకు అపర భగీరథుడన్నారు. గుర్రం జాషువా ప్రజలను చైత న్యవంతం చేసేందుకు చేసిన సాహిత్యం మరవలేని దన్నారు. కార్యక్రమంలో పూళ్ల, గుండుగొలను, భీమడోలు గ్రంథపాలకులు డీఎస్‌బీ అమర్‌నాథ్, బంగారు పాప, కె.శ్రీనివాస్, విద్యార్థులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.



అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రముఖులు

బదిలీలతో బిజీగా ఎంపీడీవో కార్యాలయం

ఉంగుటూరు: ఎంపీడీవో కార్యాలయం సచివాల యాల్లో పనిచేసే ఉద్యోగులు వేరే మండలాలకు బదిలీ అయిన వారితో రిలీవింగ్ తీసుకోవడానికి, వచ్చిన వారితో బిజీ బిజీగా మారింది. ఉం గుటూరు మండలం నుంచి 90 మంది బదిలీ అయితే, 105 మంది జాయిన్ అయ్యారు. గ్రేడ్–5 సచివాలయాల కార్యదర్శులు 9 మంది జాయిన్ అయితే, 12 మంది బదిలీ అయ్యారు. డిజిటల్ అసిస్టెంట్లు ఐదుగురు జాయిన్ అయితే ఏడుగురు బదిలీ అయ్యారు. వెల్ఫేర్ అసిస్టెంట్లు 14 మంది జాయిన్ అయితే 13 మంది బదిలీ అయ్యారు. అగ్రికల్చర్ అసిస్టెంట్లు 19 మంది జాయిన్ అయితే 8 మంది బదిలీ అయ్యారు. ఇంజనీరింగ్ సహాయ కులు 9 మంది జాయిన్ అయితే 8 మం ది బదిలీ అయ్యారు. ఫిషరీష్ అసిస్టెంట్లు నలు గురు జాయిన్ అయితే ముగ్గురు బదిలీ అయ్యారు. హార్టికల్చర్ సహాయకులు ఒకరు జాయిన్ అయితే నలుగురు బదిలీ అయ్యారు. మహిళా పోలీసులు 11 మంది జాయిన్ అయితే ఆరుగురు బదిలీ అయ్యారు. ఏఎన్‌ఎంలు 18 మంది జాయిన్ అయితే 16 మంది బదిలీ అయ్యారు. వెటర్నరీ సహాయకులు నలుగురు జాయిన్ అయితే ముగ్గురు బదిలీ అయ్యారు. గ్రామ సర్వేయర్లు 11 మంది జాయిన్ అయితే 8 మంది వేరే మండలాలకు బదిలీ అయ్యా రు. వివ రాలను ఎంపీడీవో రాజ్‌మనోజు వెల్లడించారు.



ఎంపీడీవో ఆఫీసు వద్ద బదిలీపై వచ్చిన ఉద్యోగులు

ఆక్రమణలకు కాదేదీ అనర్హం

ఉంగుటూరు: సందడిలో సడేమియా అన్న చందం గా ఉంది నారాయణపురం సెంటర్ వద్ద పరిస్థితి. ఓవైపు ఆక్రమణలు తొలగించి అధికారులు నానా యాతన పడుతుంటే, మరో వైపు కూలిన వం తెనతో ద్విచక్ర వాహనదారులు మిగిలిన దారి నుం చి వంతెన దాటుతూ కాలం వెళ్ల దీస్తుంటే, ఇదే అదునుగా పడిపోయిన వంతెన ఎదురుగా ఒకరు పళ్ల దుకాణం నడుపుతున్నారు. పడిపోయిన వం తెన శిథిలాల నడుమ వాహనదారులు, పాదాచా రులు వంతెన దాటుతుంటే దుకాణం ఏమిటని కొం దరు ప్రశ్నిస్తున్నారు. నారాయణపురం పంచాయతీ కార్యదర్శి చోద్యం చూస్తున్నారు. ఇలాగే చేబ్రో లు–తల్లాపురానికి ఉన్న వంతెన ఎదురుగా ఒకరు కిళ్లీ కొట్టు ఏర్పాటు చేశారు. ఓ వైపు అధికారులు ఆక్రమణలు తొలగింపునకు నానా తంటాలు పడు తుంటే మరో వైపు కొత్త ఆక్రమణలు వెలుస్తు న్నాయని పలువురు విమర్శిస్తున్నారు.



నారాయణపురం వంతెనకు అడ్డంగా పెట్టిన పళ్ల దుకాణం

సర్ ఆర్థర్ కాటన్ చిరస్మరణీయుడు

గణపవరం: గోదావరి నదిపై ఆనకట్ట నిర్మించి ఉభయగోదావరి జిల్లాలను సస్యశ్యామలం చేసిన సర్ ఆర్థర్ కాటన్ చిరస్మరణీయుడని పలువురు కొనియాడారు. గురువారం కాటన్ వర్ధంతి సంద ర్భంగా అడవికొలను రోడ్డు వద్ద కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా అఖిల భారత హేండ్‌లూమ్స్ డైరెక్టర్ నం ద్యాల రామలింగరాజు, నిడమర్రు మాజీ సర్పంచ్ ఇంటి ఉదయ భాస్కర్ మాట్లాడుతూ కాటన్ బ్రిటిష్ అధికారిగా ఇక్కడికి వచ్చినా, ఇక్కడి రైతుల దైన్య స్థితిని చూసి రైతుల జీవితాల్లో వెలుగులు నిం పారన్నారు. ఉభయగోదావరి జిల్లాలు రాష్ట్రానికే ధాన్యాగారంగా వెలుగొందడానికి కాటన్ చేసిన కృ షి కారణమన్నారు. సర్ ఆర్థర్ కాటన్ సేవలను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా కాటన్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన కూరాకుల బాబును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆదపరెడ్డి సీతయ్య, అబ్దుల్ వహాబ్, బేతు గణేష్, జెట్టిబో యిన లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు

అండర్ టన్నెల్‌లో వర్షపు నీటితో ఇక్కట్లు

- అల్ప పీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలు
- బయటకు వెళ్లే మార్గం లేక నిండిపోయిన టన్నెల్

భీమడోలు: సూరప్పగూడెం పంచాయతీ పరి ధిలో పాతూరు రైల్వే అండర్ ట్రన్నెల్ వర్షపు నీటితో నిండిపోయింది. అల్ప పీడన ప్రభావం తో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణం గా అండర్ ట్రన్నెల్‌లోకి నీరు చేరింది. అయితే ఈ నీరు బయటకు వెళ్లే మార్గం లేకమోకాలు లోతు నీరు నిలిచిపోయింది. ఈ లోతు నీటిలో వాహనాలు రాకపోకలు సాగించే తరుణంలో వాహనాలు మరమ్మతుల బారిన పడి మొరా యిస్తున్నాయని వాహనదారులు వాపోతున్నారు. దీంతో రాకపోకలు సాగించే భారీ వాహనాలు, ద్విచక్ర వాహనదారులు, నిత్యం ఆ మార్గం ద్వారా వెళ్లే విద్యార్థులు, రైతులు, గ్రామస్తులు అవస్థలను ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉండగా భీమడోలు రైల్వే ట్రాక్‌కు అత్యవసర పనుల నిమిత్తం రైల్వే గేటు నిలిపివేశారు. దీంతో పలు డిపోలకు చెందిన బస్సులతో పాటు భారీ వాహ నాలు సైతం ఈ అండర్ ట్రన్నెల్ ద్వారానే రాకపోకలు సాగిస్తున్నాయి. ఎక్కువ సంఖ్యలో వాహనాలు ఎదురవ్వడంతో అండర్ ట్రన్నెల్ వరకు వెళ్లి ముందుకు వెళ్లే మార్గం లేక వెను తిరు గుతున్నారు. దీని వలన ప్రయాణ భారం, అద నపు ఖర్చులతో తప్పని పరిస్థితుల్లో ద్విచక్ర వాహనదారులు, రైతులు ఆ నీటిలోనే రాకపో కలు సాగిస్తున్నారు. అండర్ ట్రన్నెల్‌లోని నీటిని కాంట్రాక్టర్ తోడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నాడని అంటున్నారు. కొందరు ప్రమాదమని తెలిసినా రైల్వే ట్రాక్ దాటి రాకపోకలు సాగిస్తు న్నారు. ఇప్పటికే మండలంలోని వడ్లపట్ల, అంబ ర్‌పేట రైల్వే గేటు వద్ద అండర్ ట్రన్నెల్‌ను నిర్మిం చారు. అయితే వర్షపు నీరు చేరడంతో ప్రజలు, రైతులు, మహిళలు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. మరో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరి స్తున్నందున నీటిని ఎప్పటికప్పుడు మోటార్లతో తోడాలని కోరుతున్నారు.





నీటిలోనే ప్రయాణిస్తున్న వాహనదారులు

నత్తనడకన రైల్వే అండర్ ట్రన్నల్ నిర్మాణం

వాస్తవానికి జాతీయ, రాష్ట్రీయ రహదారులను అనుసంధానం చేయడంతో పాటు పాతూరు రైల్వే గేటును మూసివేసేందుకు ఇక్కడ అండర్ ట్రన్నెల్ నిర్మాణం చేపడుతున్నారు. ఏడాదిన్న రగా ఈ నిర్మాణం నత్తనడకను సాగుతుంది. ఇం కా నిర్మాణంలో ఉన్నప్పటికీ ఇప్పటికే ఈ మార్గం ద్వారానే వాహనాలు ప్రయాణిస్తున్నాయి. అయితే వర్షపు నీటిని బయటకు తోడే ఏర్పాట్లు చేపట్టకపోవడంతో నీరు వెళ్లే మార్గంలోనే భారీగా నిలిచిపోయింది. వర్షాకాలం వస్తే రాత్రి వేళ్లలో రాకపోకలు సాగించే వారి పరిస్థితి మరీ దయనీయంగా ఉంటుంది. తెలియని వాహనచో దకులు వచ్చి నానా ఇక్కట్లను అనుభవి స్తున్నారు. వర్షాకాలంలో నీరు నిలిచిపోవడంతో వాహనాలు వేరే మార్గం వైపు వెళ్లాలని సూచిస్తూ సూచికల బోర్డులను ఏర్పాటు చేయాలని, మోటార్ల సాయంతో నీటిని తోడాలని రైల్వే శాఖ అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్డు నిర్మించారు.. మార్జిన్ మరిచారు

ఉంగుటూరు: బాదంపూడి నుంచి బొమ్మిడి వరకు బీటీ రహదారి పాడైపోవడంతో గోతులు పడి ప్రజలు ఇబ్బందులు పడేవారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 1700 మీటర్ల సిమెంట్ రహదారి నిర్మించారు. సుమారు 1.20 కోట్ల ఎన్ఆ ర్ఈజీఎస్ నిధులతో రోడ్డు నిర్మించారు. దీనికి ప్రచారం చేసుకున్నారు. అంత వరకు బాగానే ఉం ది. ఈ రోడ్డు నిర్మించింది. బొమ్మిడి గ్రామానికి చెం దిన గుత్తేదారే. అయితే మార్జిన బెరమ్ పోయలేదు. దీంతో రహదారి నిర్మించినా వాహనదారులకు ఇబ్బందులు తప్పలేదు. అడుగున్నర ఎత్తు నుంచి వాహనం రోడ్డు కిందకు దిగడానికి, ఎక్కడానికి ఇబ్బందిగా మారింది. మార్జిన్లు నిర్మించకపోవడం తో రెండు వాహనాలు తప్పుకునే వీలు లేకుండా పోయింది. కాన్వెంట్లకు తిరిగే బస్సులు, ఆర్టీసీ బస్సులు, ద్విచక్ర వాహనాలు వారు ఇబ్బందులు పడుతున్నారు. మీటరున్నర వెడల్పున మార్జిన్ పోయలేకపోయారు. గ్రామ ప్రజలు కనిపించే ప్రతి అధికారికి ప్రజా ప్రతినిధికి సమస్యను వివరిస్తు న్నారు. మార్జిన్లు తక్షణమే నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.



మార్జిన్ లేని సిమెంట్ రహదారి

పల్లెపల్లెకు ఎమ్మెల్యే కార్యక్రమంలో సమస్యల ఏకరువు

ఉంగుటూరు: పల్లె పల్లెకు ఎమ్మెల్యే ధర్మరాజు కార్యక్రమంలో ప్రజలు సమస్యల ఏకరువు పెట్టారు. గురువారం బొమ్మిడి, కాకర్లమూడి, వీఏపురం, దొంతవరం, కాగుపాడు గ్రామాలలో నిర్వహించారు. కార్యక్రమంలో వచ్చిన సమ స్యలు ఇలా.. బొమ్మిడి గ్రామంలో ఉప్పాకపాడు రహదారి లో లెవిల్ ఉన్నందున సరిచేసి కాన్వెం ట్లకు వచ్చే బస్సులు గ్రామంలోకి వచ్చేలా చేయమని కోరారు. ఉప్పాకపాడు నుంచి బొమ్మిడి హైస్కూలుకు వచ్చే అప్రోచ్ రహదారి నిర్మించమని, పశువులకు తోకలపల్లి డ్రెయిన్ వద్ద రేవు నిర్మించమని, జగనన్న కాలనీలో రహదారులు, డ్రెయిన్లు నిర్మించమని ఆ గ్రామ నాయకులు మద్ద త్రిమూర్తులు, మారిశెట్టి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. అలాగే పశువులు చెరు వుకు రేవు నిర్మించమని, బాదంపూడి నుంచి బొ మ్మిడి రహదారికి బెరమ్ వేయనందున బెరమ్ నిర్మించమని, చేపల పెంపకానికి ఇచ్చిన చెరు వులో రొయ్యలు పెంచుతున్నందున కలుషితం అయ్యి ప్రజలకు ఉపయోగపడటం లేదని, కాకర్ల మూడి, వీఏ పురం రహదారులకు బెరమ్‌లు వేయలేదని ప్రజలు ఫిర్యాదులు చేశారు. మంచి నీటి చెరువులు వాకింగ్ ట్రాక్ నిర్మించి అభివృద్ధి చేయమని ఎమ్మెల్యే ధర్మరాజుకు బొమ్మిడి ప్రజా ప్రతినిధులు ఏకరవు పెట్టారు. కార్యక్రమంలో తహసీల్దార్ పూర్ణచంద్ర ప్రసాద్, ఎంపీడీవో రాజ్ మనోజు తదితరులు పాల్గొన్నారు.

కారుమూరిపై జనసేన కార్యకర్తల దాడి అమానుషం

చింతలపూడి: తణుకులో మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయుకులు కారుమూరి వెంకట నాగేశ్వరరావుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తు న్నట్లు వైఎస్సార్ సీపీ జిల్లా మున్సిపల్ విభాగం అ. ధ్యక్షుడు బొడ్డు వెంకటేశ్వరరావు గురువారం తెలి పారు. బాబు షూ్యరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్ర మానికి హాజరయ్యేందుకు వెళుతున్న కారుమూ రిపై జనసేన కార్యకర్తలు వ్యవహరించిన తీరు అప్ర జాస్వామికం అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రచార రథం పైకి ఎక్కి జనసేన కార్యకర్తలు చేసిన వికృత చేష్టలు సభ్య సమాజం తల దించుకునేలా ఉన్నా యన్నారు. అధికారం నెత్తికెక్కి అహంకారం ప్రదర్శి స్తున్న నాయకులకు తగిన విధంగా బుద్ధి చెబు తామని హెచ్చరించారు.